# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



సంపుటి :12 సంచిక :331 సోమవారం 3-8-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/



## భారత్ సరిహద్దుల్లో పాక్ భారీ ఆయుధ మోహరింపు..



- ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం కీలక కదలికలు
- రంగంలోకి మేడిన్ చైనా ఎస్‌హెచ్-15 స్వయం చోదక శతఘ్నులు
- తూర్పు సరిహద్దు వెంబడి వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరింపు
- 155 ఎంఎం హౌవిట్జర్లతో పెరిగిన దీర్ఘశ్రేణి దాడి సామర్థ్యం
- 72 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం
- త్వరిత మోహరింపు.. నిమిషానికి ఆరు గుండ్లు ప్రయోగించే శక్తి
- చైనా--పాక్ రక్షణ బంధం మరింత బలోపేతం
- ఉమ్మడి సైనిక సహకారం, ఆయుధ సరఫరాలు పెంపు

2

## మహిళలు వారికి నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు..



- ఇస్లాంలోకి మారిన యువతులపై అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు
- మహిళలకు మతం, పెళ్లిపై స్వతంత్ర నిర్ణయ హక్కు
- ఇస్లాంలోకి మారిన అక్కాచెల్లెళ్ల కేసులో కీలక వ్యాఖ్యలు
- తండ్రి నిర్బంధించారంటూ హైకోర్టును ఆశ్రయించిన యువతులు
- ఆగస్టు 6లోగా బాధితులను కోర్టులో హాజరుపర్చాలని ఆదేశం
- ఇష్టమైన మతం స్వీకరించడం మహిళల రాజ్యాంగ హక్కు
- స్వేచ్ఛగా జీవించే అవకాశమివ్వాలని తండ్రికి సూచన
- తమ జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు మహిళలదే: కోర్టు

2



## భూమికి ఆధార్ లాంటి ‘భూధార్’ నంబర్

- గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి పొంగులేటి
- భూ అక్రమ లావాదేవీలపై త్వరలో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరుపుతామని వెల్లడి
- ప్రతి సర్వే నంబర్ కు ఆధార్ తరహాలో ‘భూధార్’ నంబర్ కేటాయిస్తామన్న పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు కొరత ఉండదని హామీ

హైదరాబాద్,ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) : గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత ‘భూ భారతి’ వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం -మిగతా 2 లో

## వైభవంగా ఉజ్జయిని బోనాలు

### పట్టువస్త్రాలు, బోనం సమర్పించిన సీఎం రేవంత్

- తొలిబోనం సమర్పించిన మంత్రి పొన్నం
- అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్ . సహా ప్రముఖులు
- లక్షలాదిగా తరలి వచ్చిన భక్తజనం
- వీఐపీల తాకిడి... భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం

హైదరాబాద్/సికింద్రాబాద్, మోండా,ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) : సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనం ఉత్సవాలు ఆదివారం రంగరంగవైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. సీఎంతో్ మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. -మిగతా 2 లో








## జంతర్ మంతర్ ఘర్షణలపై ఉగ్ర కుట్ర

- పోలీసు గెటప్‌లో నిరసనలోకి చొరబడ్డాలి
- జైషే ఉగ్రవాదికి పాక్ హ్యాండ్లర్ ఆదేశం
- బెంగాల్ మంత్రి కుమారుడి కిడ్నాప్‌కూ ప్లాన్
- పశ్చిమబెంగాల్ పోలీసుల అదుపులో షరీఫ్
- 14 రోజులు పోలీస్ కస్టడీకి హమీం మోండల్

కోల్‌కతా: ఒక భయంకరమైన ఉగ్రకుట్రను పశ్చిమ బెంగాల్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ భగ్నం చేసింది. వెల్లడించింది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనలో హింసకు జైషే మొహమ్మద్ ఉగ్రవాది హమీం మోండల్ (ప్రతీక్ మౌలిక్) తెలిపింది. పోలీసు యూనిఫాం ధరించి జంతర్ మంతర్ నిరసన స్థలానికి చొరబడి హింసకు పాల్పడాలనే ఆదేశాలను పాకిస్తాన్ ఆధారిత హ్యాండ్లర్ నుంచి అతడు అందుకున్నాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శశిరంజన్ అధికార కదలికను గమనించి సమాచారం సేకరించాలని కూడా ఆదేశించారు. ఉగ్రవాది లక్ష్యాల్లో ముఖ్యమంత్రి ఒకరని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అధికారులు చెప్పారు. హమీం మోండల్‌ను బర్ధమాన్ జిల్లాలో అరెస్టు చేశారు. కోర్టు అతడిని 14 రోజుల పాటు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కస్టడీకి పంపింది. -మిగతా 2లో



## రాజకీయాల్లోకి ధనుష్?

- రాజకీయ ప్రవేశంపై పెరుగుతున్న చర్చ
- అధికారిక ప్రకటన చేయని నటుడు
- అభిమానులకు ప్రజాసేవ దిశగా పిలుపు
- సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేరువ
- రాష్ట్రవ్యాప్త పర్యటనకు సన్నాహాలు?
- సినిమా నుంచి రాజకీయాల వైపు ధనుష్ అడుగులా?

2



## రెండేళ్ల అజ్ఞాతం వీడనున్న హసీనా..

- ఆగస్టు 5న వర్చువల్ ప్రసంగానికి సిద్ధం
- రాజకీయ భవిష్యత్‌పై కీలక ప్రకటన చేసే అవకాశం
- స్వదేశానికి తిరుగు ప్రయాణంపై ఆసక్తి
- ఉరిశిక్ష, పార్టీ నిషేధంపై ఏం చెబుతారోనని ఉత్కంఠ
- ఢిల్లీ నుంచి ప్రపంచానికి సందేశం ఇవ్వనున్న మాజీ ప్రధాని
- హసీనా ప్రసంగంపై అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆసక్తి
- అవామీ లీగ్ భవిష్యత్‌పై స్పష్టత ఇస్తారా?

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు రెండేళ్ల తర్వాత అజ్ఞాతం వీడబోతున్నారు. స్వదేశంలో అల్లర్ల కారణంగా పదవి కోల్పోయి ప్రాణభయంతో భారత్‌ను శరణుకోరిన ఆమె ప్రపంచానికి కొన్ని విషయాలు చెప్పనున్నారు. ఢిల్లీలో ఆగస్టు 5వ తేదీ బుధవారం హసీనా వర్చువల్‌గా మాట్లాడనున్నారు. డిసెంబర్‌లో తిరిగి సొంతగడ్డకు వెళ్లాలని అనుకుంటున్నా అని ఇదివరకే ప్రకటించిన మాజీ ప్రధాని తన రాజకీయ, భవిష్యత్ ప్రణాళికల గురించి -మిగతా 2 లో



## క్యాన్సర్‌ను అడ్డుకుంటున్న ‘వయాగ్రా’!

- వయాగ్రాతో క్యాన్సర్ కట్టడిపై కొత్త ఆశలు
- ఇజ్రాయెల్ శాస్త్రవేత్తల పరిశోధనలో ఆసక్తికర ఫలితాలు
- క్యాన్సర్ కణాల వ్యాప్తిని తగ్గించే అవకాశం
- సిల్డెనాఫిల్ ప్రభావంపై శాస్త్రీయ ఆధారాలు
- కీమోథెరపీతో కలిపి మెరుగైన ప్రభావం గుర్తింపు
- కొలెస్ట్రాల్ ప్రక్రియను అడ్డుకునే దిశగా అధ్యయనం
- క్యాన్సర్ చికిత్సగా ఆమోదానికి ఇంకా పరీక్షలు అవసరం

న్యూఢిల్లీ, పురుషుల్లో అంగస్తంభన సమస్యకు వాడే ‘వయాగ్రా’ (సిల్డెనాఫిల్) క్యాన్సర్ కణాల వ్యాప్తిని, కణితుల పెరుగుదలను అడ్డుకుంటున్నదని ఇజ్రాయెల్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. ‘వీజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్’ పరిశోధకుల అధ్యయనంలో వయాగ్రా క్యాన్సర్ వ్యాప్తిని నెమ్మదింపజేయటంలో సహాయపడుతుందని చెప్పేందుకు శాస్త్రీయ ఆధారాలు లభించాయి.అయితే క్యాన్సర్‌కు చికిత్సగా సిఫార్సు చేయడానికి మరిన్ని క్లినికల్ అధ్యయనాలు అవసరమని భావిస్తున్నారు. శరీరంలో ఒక చోట క్యాన్సర్ మొదలయ్యాక..మిగతా అవయవాలకు చేరాలంటే కొలెస్ట్రాల్ కావాలి. ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు కీమోథెరపీ మందులతో పాటు వయాగ్రా వాడితే మరింత ప్రభావం కనపడిందని శాస్త్రవేత్తల బృందం తేల్చింది. ‘సిల్డెనాఫిల్’ తీసుకున్న వ్యక్తుల్లో ఈ ప్రయోజనం రెట్టింపు అవుతున్నదన్న విషయాన్ని గుర్తించారు. -మిగతా 2లో



## నామినేటెడ్ పోస్టులకు రంగం సిద్ధం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు ప్రాధాన్యం
- టీపీసీసీ చీఫ్ ఆధ్వర్యంలో సమావేశం మంత్రి తుమ్మల, ఎంపీ వేం హాజరు
- త్వరలో జిల్లా స్థాయి సమన్వయ భేటీలు ఆ నివేదికల ఆధారంగా తుది నిర్ణయం

హైదరాబాద్,ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) : తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులు ఎంతకాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఎట్టకేలకు అధికారికంగా వేగం పుంజుకుంది. గాంధీభవన్‌లో మొన్న శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి సుదీర్ఘంగా సమావేశమై నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలు, విధివిధానాలను ఖరారు చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల (పీఏసీఎస్) -మిగతా 2 లో

## పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణ

### 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- విద్యా రంగంలో వినూత్న మార్పులు
- నెట్ జీరో ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ
- 27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- యంగ్ ఇండియాతో విద్యా రంగంలో విప్లవం
- అమెరికాలో ఐఓసీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





హైదరాబాద్,ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) : తెలంగాణలో కొలువుదీరిన తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని, రాష్ట్ర రూపురేఖలను మారుస్తూ ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆదివారం జరిగిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు -మిగతా 2 లో

# భూమికి ఆధార్ లాంటి ‘భూధార్’ నంబర్

(మొదటి తరువాయి)

కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రోహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబరుకు ఆధార్ తరహాలో విశిష్ట ‘భూధార్’ నంబరును కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు.
అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# జంతర్ మంతర్ ఘర్షణలపై ఉగ్ర కుట్ర

(మొదటి తరువాయి)

అతడి ప్రయాణాలు ఆరిఫా నిర్వాహకుడు జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో అరెస్టు చేశారు. ఈ ఇద్దరూ పాకిస్తాన్ హ్యాండ్లర్ సూచనల మేరకు హనీట్రాప్ ద్వారా రాష్ట్ర మంత్రి కుమారుడిని కిడ్నాప్ చేసి, డబ్బు వసూలు చేయాలని కుట్ర పన్నారని అధికారులు తెలిపారు. హనీట్రాప్ కేసు విచారణలో ఆరిఫా నిర్వాహక్ సోషల్ మీడియా ఖాతాను పరిశీలించగా హమీం మోండల్ దొరికిపోయాడు. వారిద్దరి మధ్య ఇన్‌స్టాగ్రామ్ చాట్‌లు లభించాయి. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా పాకిస్తాన్ హ్యాండ్లర్లు ఆదేశాలు ఇచ్చారని పోలీసులు వెల్లడించారు.


# వైభవంగా ఉజ్జయిని బోనాలు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆప్యాయంగా పలుకరించారు. అమ్మవారి దర్శనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశానని పేర్కొన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ఆ జగన్మాతను మనసారా ప్రార్థించాను అని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున అమ్మవారికి బోనం సమర్పించారు. ఉత్సవాలకు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నేత ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.
అమ్మవారిని దర్శించుకున్న అమెరికా కాన్సుల్ జనరల్
అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఉజ్జయిని మహం కాళి బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం లారా విలియమ్స్ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు, ఆలయ విశిష్టత గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ లారా విలియమ్స్‌కు వివరించారు.
సీఎం రాకతో 45 నిమిషాలు దర్శనాలు నిలిపివేత
బోనాల ఉత్సవాల్లో వీఐపీలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవారి దర్శనానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రాకకు 30 నిమిషాల ముందే క్యూలైన్లను నిలిపివేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 45 నిమిషాలకు పైగా క్యూలైన్లను పూర్తిగా నిలిపివేయడంతో భక్తుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ముఖ్యమంత్రి రాగానే భక్తుల అరుపులతో ఆలయ పరిసరాలు దద్దరిల్లాయి. ఆలయం లోపల సైతం భక్తులు నినాదాలు చేశారు. మంత్రులు వచ్చిన సందర్భాల్లోనూ క్యూలైన్లను నిలిపి వేశారు. నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ కుటుంబసమేతంగా ఆలయానికి వచ్చిన సమయంలోనూ క్యూలైన్లను నిలిపివేశారు. ఇలా ప్రతి వీఐపీ వచ్చిన సందర్భంలో క్యూలైన్లను నిలిపి వేయడం తో అమ్మవారి దర్శనానికి భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

# రాజకీయాల్లోకి ధనుష్?

-రాజకీయ ప్రవేశంపై పెరుగుతున్న చర్చ
-అధికారిక ప్రకటన చేయని నటుడు
-అభిమానులకు ప్రజాసేవ దిశగా పిలుపు
-సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేరువ
-రాష్ట్రవ్యాప్త పర్యటనకు సన్నాహాలు?
-సినిమా నుంచి రాజకీయాల వైపు ధనుష్ అడుగులా?



చెన్నై
తమిళనాడు రాజకీయాల్లోకి హీరో ధనుష్ అడుగుపెట్టబోతున్నాడనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే రాజకీయాల్లో ప్రవేశించడంపై ధనుష్ ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇటీవల ఆయన ఒక చిత్ర వేడుకలో అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఐక్యత కేవలం సినిమా వేడుకలకు మాత్రమే పరిమితం కాకూడదని, ఎవరి ప్రాంతాల్లో వారు ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.తన 43వ పుట్టినరోజు సందర్భంగా ధనుష్ నిరుపేదలకు ఉచితంగా ఆటో రిక్షాలను పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, అభిమానులను కలుసుకోవడంతోపాటు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలని ఆయన యోచిస్తున్నట్లు సమాచారం.

# భారత్ సరిహద్దుల్లో పాక్ భారీ ఆయుధ మోహరింపు..


- ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం కీలక కదలికలు
- రంగంలోకి మేడిన్ చైనా ఎస్‌హెచ్-15 స్వయం చోదక శతఘ్నులు
- తూర్పు సరిహద్దు వెంబడి వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరింపు
- 155 ఎంఎం హౌవిట్జర్లతో పెరిగిన దీర్ఘశ్రేణి దాడి సామర్థ్యం
- 72 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం
- త్వరిత మోహరింపు.. నిమిషానికి ఆరు గుండ్లు ప్రయోగించే శక్తి
-చైనా--పాక్ రక్షణ బంధం మరింత బలోపేతం
- ఉమ్మడి సైనిక సహకారం, ఆయుధ సరఫరాలు పెంపు



ఇస్లామాబాద్/న్యూఢిల్లీ:
ల్లభారత్ సరిహద్దు వెంబడి 250కి పైగా చైనా తయారీ ఎస్‌హెచ్-15 ట్రక్ మౌంటెడ్ సెల్ఫ్ ప్రొపెల్డ్ హౌవిట్జర్ ట్రక్కులను పాకిస్తాన్ సైన్యం మోహరించిందని అగ్ర గూఢచర్య వర్గాలు వెల్లడించాయి. ఇది పాకిస్తాన్ సైనిక సామర్థ్యానికి పెద్ద ఎత్తున బలం చేకూర్చే మోహరింపుగా పేర్కొన్నాయి. ఈ మోహరింపు ఉత్తరం నుంచి దక్షిణం వరకు తూర్పు సరిహద్దు వెంబడి కీలక సెక్టార్లలో క్రమబద్ధంగా జరుగుతోంది. మే, 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ సైన్యం చేపట్టిన ముఖ్యమైన ఆధునీకరణ చర్యల్లో ఇది ఒకటి. ఆ ఆపరేషన్‌లో భారత్ నియంత్రణ రేఖ, పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన దాడులు జరిగాయి. ఎస్‌హెచ్-15 హౌవిట్జర్లను చైనా రక్షణ సంస్థ నోరిన్కో తయారు చేసింది. ఇవి చైనా సైన్యం ఉపయోగించే పీఎల్ఎల్-181 ఎగుమతి వెర్షన్. షాన్జీ ట్రక్ చట్రం మీద అమర్చిన ఈ వ్యవస్థ త్వరిత మోహరింపు, అధిక చలనశీలత కోసం రూపొందించబడింది. రోడ్డు మీద గంటకు 90 కిలోమీటర్ల వేగం సాధించగలదు. కఠిన ప్రాంతాల్లో కూడా త్వరగా స్థానం మార్చుకోగలదు. ఈ 155 మి.మీ., 52 మి.మీ.ల కాలిబర్ గన్ సాధారణ నాటో అనుకూల గుండ్లను 30 నుంచి 40 కిలోమీటర్ల దూరం వరకు కాల్చగలదు. రాకెట్ సహాయక వి-ల్యాప్ ప్రొజెక్టైల్స్‌తో 53 నుంచి 72 కిలోమీటర్ల దూరం వరకు లక్ష్యాలను కొట్టగలదని నివేదికలు చెబుతున్నాయి. దీనికి ఆటోమేటెడ్ ఫైర్ కంట్రోల్ వ్యవస్థ, హైడ్రాలిక్ స్టెబిలైజింగ్ స్పేడ్‌లు ఉన్నాయి. ఇవి త్వరగా అమర్చడానికి నిమిషానికి ఆరు గుండ్లు వరకు కాల్చి శత్రు కౌంటర్ బ్యాటరీ వ్యవస్థలు స్పందించేలోపు స్థానం మార్చుకోగలవు. 250 ఎస్‌హెచ్-15 వ్యవస్థలు అనేక ఆర్టిలరీ రెజిమెంట్లను అమర్చడానికి సరిపోతాయని రక్షణ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది పాకిస్తాన్ దీర్ఘశ్రేణి సంప్రదాయక దాడి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. దశాబ్ద కాలంగా చైనా, పాకిస్తాన్ దేశాల మధ్య రక్షణ సంబంధాలు బలపడుతున్నాయి. ఆయుధాల సరఫరాతో పాటు ఉమ్మడి సైనిక ప్రదర్శనలు పెరిగాయి. నెట్‌వర్క్ కమాండ్ అండ్ కంట్రోల్, కంబైన్డ్ ఆర్మ్స్ ఆపరేషన్లలో సహకారం పెరుగుతోంది. ఇటీవల రావల్పిండిలోని జనరల్ హెడ్‌క్వార్టర్స్‌లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ 97వ వార్షికోత్సవం జరిగింది. ఆ సందర్భంగా పాకిస్తాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, ఆర్మీ స్టాఫ్ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ మాట్లాడుతూ పాకిస్తాన్, చైనా సంబంధాలు ప్రత్యేకమైనవి అని అన్నారు. మారుతున్న ప్రాంతీయ, ప్రపంచ సవాళ్ల మధ్య కూడా ఇవి స్థిరంగా ఉన్నాయని చెప్పారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్ సహా చైనా రక్షణ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు వారికి నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు..

**ఇస్లాంలోకి మారిన యువతులపై అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు**
**మహిళలకు మతం, పెళ్లిపై స్వతంత్ర నిర్ణయ హక్కు**
**ఇస్లాంలోకి మారిన అక్కాచెల్లెళ్ల కేసులో కీలక వ్యాఖ్యలు**
**తండ్రి నిర్బంధించారంటూ హైకోర్టును ఆశ్రయించిన యువతులు**
**ఆగస్టు 6లోగా బాధితులను కోర్టులో హాజరుపర్చాలని ఆదేశం**
**ఇష్టమైన మతం స్వీకరించడం మహిళల రాజ్యాంగ హక్కు**
**స్వేచ్ఛగా జీవించే అవకాశమివ్వాలని తండ్రికి సూచన**
**తమ జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు మహిళలదే: కోర్టు**



న్యూఢిల్లీ:
మహిళలు మతాన్ని పాటించే అంశంలో అలహాబాద్ హైకోర్ట్ కీలక తీర్పు వెల్లడించింది. నిర్ణీత వయస్సు వచ్చిన మహిళలు (అడల్ట్ ఉమన్) తమకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని హైకోర్టు ఆదేశించింది. పెళ్లి, మతాన్ని స్వీకరించడం, నివాసం, భవిష్యత్ వంటి విషయాల్లో స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కు వారికి ఉంటుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇద్దరు యువతులకు సంబంధించి దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌లపై అలహాబాద్ హైకోర్టు విచారణ జరిపింది. జస్టిస్ సందీప్ జైన్ ఆధ్వర్యంలోని బెంచ్ దీనిపై విచారణ జరిపింది. ఈ కేసులో బాధిత యువతుల్ని ఆగష్టు 6 లోగా కోర్టులో హాజరుపర్చాలని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. దివ్యా భాటియా, అన్ను భాటియా అనే ఇద్దరు అక్కచెళ్లెల్లు.. ఇద్దరు ముస్లిం యువకులను ప్రేమించారు. ఈ క్రమంలో ఆ యువతులు ఇస్లాంలోకి మారారు. వారి పేర్లు దివ్యా భాటియా నుంచి జోయా దియా భాటియాగా, అన్ను భాటియా నుంచి అమీనా అన్ను భాటియాగా మార్చుకున్నారు. అంతేకాదు.. ఇస్లాంకు చెందిన యువకుల్ని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యారు. దీన్ని వ్యతిరేకించిన వారి తండ్రి, ఆ ఇద్దరినీ తన ఇంట్లో బంధించారు. వారు మతం మారడాన్ని, వేరే వ్యక్తుల్ని పెళ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో ఇద్దరు యువతుల్ని వారి తండ్రి బలవంతంగా నిర్బంధించారని ఆరోపిస్తూ, వారిని విడుదల చేయాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టులో వారి తరఫున హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై కోర్టు తాజాగా విచారణ జరిపింది. పిటిషన్‌లో దాఖలు చేసిన వివరాల ఆధారంగా కీలక వ్యాఖ్యలు చేసింది. దివ్యా, అన్నులను ఆగష్టు 6లోగా కోర్టులో హాజరుపర్చాలని స్థానిక పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ ఆరోపించినట్లుగా పోలీసుల సహకారంతో వారి తండ్రి, వారిని బంధించి ఉంచితే అది చట్టబద్ధమైన నేరంగా పరిగణిస్తామని తెలిపింది. మహిళలు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు, నివాసాన్ని ఎంచుకునే హక్కు, నచ్చిన వారిని పెళ్లి చేసుకునే హక్కు, భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు వారికి ఉంటుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరినీ స్వేచ్ఛగా వదిలిపెట్టాలని కోర్టు తండ్రికి సూచించింది. అక్రమంగా బంధించి ఉంచడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అని చెప్పింది. తమ గురించి నిర్ణయం తీసుకునే హక్కు ఆ అక్కాచెల్లెళ్లకు ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 6లోగా ఇద్దరినీ హాజరుపర్చాలని ఆదేశించింది.

# పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణ

(మొదటి తరువాయి)

ప్రణాళికలను విదేశీ ప్రతినిధులు, ఎన్ఆర్ఐలకు వివరించారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లు, రాబోయే ఐదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ ప్లాన్‌ను అమలు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు తోడుగా నాలుగో మహానగరంగా ముచ్చర్ల ప్రాంతంలో కాలుష్య రహిత నెట్-జీరో ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కోర్ అర్బన్ (క్యూర్), పెరి-అర్బన్ (ప్యూర్), రూరల్ అగ్రి (రేర్) అని మూడు ఆర్థిక మండలాలుగా వర్గీకరించి వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.
పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. టాటా గ్రూప్ భాగస్వామ్యంతో రూ. 2,100 కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను (ఐటీఐ) హైటెక్ డిజిటల్ శిక్షణా కేంద్రాలుగా మారుస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించామన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని విస్తరించామన్నారు.
ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం
హైదరాబాద్ మహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చామని, ప్రకృతి వనరులను కాపాడేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా మూసీ నదిని శుద్ధి చేసి, పర్యాటక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజే క్రమశిక్షణతో కూడిన ఆర్థిక క్రమశిక్షణను పాటించి, విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా, దేశంలోనే ఎక్కడాలేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు.
రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలి
రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) వేగవంతం చేయడం, మెట్రో రైలు రెండో దశ విస్తరణతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా రాబట్టడం వల్ల తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే పునాదిగా సాగుతున్న తెలంగాణ పునర్నిర్మాణంలో విదేశాల్లో ఉన్న తెలుగు ఎన్ఆర్ఐలు, ఐఓసీ ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు జె. శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు టి. రామ్మోహన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, కాలే యాదయ్య, దొంతి మాధవరెడ్డి, విజయ్ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హనుమంత రావు, గుర్రం రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టులకు
# రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

డైరెక్టర్లు, ఛైర్మన్ పదవులతో పాటు మార్కెట్ కమిటీలు, దేవస్థాన కమిటీలు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర కీలక నామినేటెడ్ పోస్టులను త్వరితగతిన, పారదర్శకంగా భర్తీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన వారికి ఈ పదవుల్లో పెద్దపీట వేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. 60 శాతం పోస్టులను మాజీ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గసభ్యులు, అనుబంధ సంఘాల నాయకులకు కేటాయించనున్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమ పరిధిలోని జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, గత ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, సీనియర్ నేతలతో ఆదివారం ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ.. క్షేత్రస్థాయి నుంచి అర్హులైన ఆశావాహుల పేర్లతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని టీపీసీసీ చీఫ్ ఆదేశించారు. ఆ నివేదికలపై ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు చర్చించి, నామినేటెడ్ పోస్టుల తుది జాబితాను అధికారికంగా ప్రకటించనున్నారు.
త్వరలోనే భర్తీ: తుమ్మల
రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రాథమిక కసరత్తు పూర్తయిందని, త్వరలోనే అధికారిక నియామకాలు ఉంటాయని మంత్రి తుమ్మల ప్రకటించారు. గాంధీభవన్‌లో మంత్రి అజారుద్దీన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని గుర్తిస్తామని.. నామినేటెడ్ పోస్టుల భర్తీలో వారి కి తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు అందరినీ సమన్వయం చేసుకొని.. అర్హుల పేర్లతో జాబితాను టీపీసీసీకి పంపించాల్సి ఉంటుందన్నారు.

# రెండేళ్ల అజ్ఞాతం వీడనున్న హసీనా..

(మొదటి తరువాయి)

ఆసక్తికర విషయాలు పంచుకునే అవకాశముంది.అవామీ లీగ్ అధినేత్రిగా 16 ఏళ్లు బంగ్లాదేశ్ ప్రధాని పదవిలో కొనసాగిన షేక్ హసీనాకు అక్కడి న్యాయస్థానం ఉరిశిక్ష విధించిన విషయం తెలిసిందే. పైగా అవామీ లీగ్ పార్టీపై నిషేధంతో పాటు హసీనా పాస్‌పోర్టు రద్దు చేసింది ప్రభుత్వం. దాంతో, తిరిగి స్వదేశం వెళ్లాలనుకుంటున్న ఆమెకు పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో స్వదేశం వెళ్లేందుకు సిద్ధమవుతున్న షేక్ హసీనా తొలిసారి వర్చువల్‌గా మాట్లాడబోతున్నారు. సాయంత్రం 6 నుంచి సొంతగడ్డకు వెళ్తానంటున్న ఆమెను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలబోమని, అడుగుపెట్టగానే అరెస్ట్ చేస్తామని న్యాయశాఖ మంత్రి ఎం అసాదుజ్జమన్(వీ~ాయిఙబఓఖుమిఖఅ) హెచ్చరికలకు వెరవని హసీనా తన కార్యాచరణను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. ఢిల్లీలోని దక్షిణ ఆసియాకు చెందిన ఫారెన్ కరస్పాండెంట్స్ క్లబ్ సాయంతో ఆగస్టు 5వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7:30గంటల వరకూ ఆమె వర్చువల్‌గా మాట్లాడుతారు. సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే తేదీన విద్యార్థుల అల్లర్ల కారణంగా ప్రధాని పదవి కోల్పోయారు హసీనా. దాంతో, ఆమె ఏం చెబుతారు? ఉరి శిక్షపై అప్పీల్ చేస్తానంటారా? అనేది ఉత్కంఠ రేపుతోంది. భారత్‌లో తలదాచుకున్న ఆమె ఇప్పటివరకూ మీడియా ముందుకు రాలేదుసో.. ఆగస్టు 5న హసీనా అసలు ఏం చెప్పాలనుకుంటున్నారు? అని యావత్ ప్రపంచం ఆసక్తి కనబరుస్తోంది. ఎఫ్‌సీసీ దక్షిణాసియా అధ్యక్షుడు డాక్టర్ వాఎల్ అవ్వాద్ ఆధ్వర్యంలో ఈ వర్చువల్ ప్రోగ్రామ్ జరుగనుంది. హసీనాతో పాటు ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్, బంగ్లాదేశ్ మాజీ విద్యా శాఖ మంత్రి మొహిబుల్ హసన్ చౌదరీ, బంగ్లాదేశ్ మానవ హక్కుల కమిషన్ కార్యదర్శి ముహమ్మద్ అలీ సిద్దిఖీ, రాజకీయ నాయకులు, దౌత్యవేత్తలు, మాజీ క్రికెటర్ షకీబుల్ హసన్ పాల్గొననున్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## వాషింగ్టన్ అటవీ ప్రాంతంలో కార్చిచ్చు..

-రెడ్ ఫ్లాగ్ హెచ్చరిక జారీ



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
వాతావరణ మార్పులవల్ల అమెరికా, కెనడా లలో కార్చిచ్చులు కొనసాగుతున్నాయి.వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతంలో అగ్నికీలలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. మంటలవల్ల 4.50 లక్షల ఎకరాల నేలపై చెట్లు కాలి బూడిదయ్యాయి. ఆ మంటలు సమీప నగరాలకు కూడా వ్యాపిస్తుండడంతో.. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి నాలుగు వేల మంది అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారు.తూర్పు వాషింగ్టన్‌లో సుమారు 2.30 లక్షల మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం మూడు వేల ఎకరాల్లో అగ్నికీలలు చురుగ్గా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. బలమైన గాలులు వీస్తుండడంవల్ల మంటలను అదుపు చేయడం సవాల్‌గా మారింది. శనివారం మధ్యాహ్నం అగ్నికీలలు చెలరేగాయని అధికారులు తెలిపారు. వాషింగ్టన్‌లోని సుమారు 4 వేల నివాసాలకు ముప్పు పొంచి ఉందన్నారు. స్పోకేన్ ప్రాంతంలో మంటలు విస్తరిస్తుండడంతో.. 200 ఇళ్లు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు మేయర్ లిసా బ్రౌన్ తెలిపారు. ఐదు కోట్ల మందికిపైగా అమెరికన్లపై కార్చిచ్చు ప్రభావం ఉంటుందన్నారు. అగ్నికీలలు వేగంగా విస్తరిస్తుండడంతో తూర్పు వాషింగ్టన్ సహా పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అక్కడి జాతీయ వాతావరణ కేంద్రం రెడ్ ఫ్లాగ్ హెచ్చరికను జారీచేసింది.

## ఘోరం.. కుప్పకూలిన టూరిస్ట్ విమానం..

-13 మంది దుర్మరణం



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
పెరూ లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళుతున్న టూరిస్ట్ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. పెరూలోని నజ్కా మున్సిపాలిటీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నజ్కా మున్సిపల్ గవర్నమెంట్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం పెరూవియన్ కంపెనీ కి చెందిన ఎరోడియానా టూరిస్ట్ విమానం 11 మంది టూరిస్టులు, ఇద్దరు విమాన సిబ్బందితో ఇకా ప్రాంతం నుంచి బయలుదేరింది.నజ్కా సిటీ బయట ఆ విమానం ప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా కిందకు జారుతూ నేలపై పడి పేలిపోయింది. దాంతో విమానంలోని 13 మంది సజీవ దహనమయ్యారు. చనిపోయిన 11 మంది టూరిస్టులలో ఇద్దరు జర్మన్‌లు, ఇద్దరు స్పానిష్, ఏడుగురు ఇటాలియన్ వ్యక్తులు ఉన్నారు. ప్రమాదానికిగల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. పెరూవియన్ అధికారులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## అభిజిత్ దీప్కే ఫారిన్ చదువులకు డబ్బెక్కడిది : ఆర్టీఐ కార్యకర్త



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబ ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని సూరత్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త అమిత్ తివారీ కోరారు. మహారాష్ట్ర లో రిటైర్డ్ ఉద్యోగి అయిన దీప్కే తండ్రి భగవాన్‌రావు.. కుమారుడి అమెరికా ఉన్నత విద్యకు అవసరమైన నిధులు ఎలా సమకూర్చారో పరిశీలించాలని ఆదాయపు పన్ను అధికారులకు ఫిర్యాదు చేశారు.అదే సమయంలో సీజేపీకి సీనియర్ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రకటించిన రూ.కోటి న్యాయ సహాయ నిధిపై కూడా విచారణ జరపాలని కోరారు. అలాగే ఈ నిధిపై జీఎస్టీ వర్తిస్తుందా అనే విషయాన్ని కూడా సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరారు. సీజేపీ నమోదైన రాజకీయ పార్టీ కాదని, అలాంటప్పుడు నిధులు స్వీకరించడం చట్టబద్ధమేనా అనే అంశాన్ని పరిశీలించాలని ఆర్టీఐ కార్యకర్త ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

# షేక్ హసీనా బంగ్లాదేశ్ రావాలంటే ఆమె పార్టీపై నిషేధం ఎత్తివేయండి..

### బంగ్లా ప్రభుత్వానికి తస్లీమా నస్రీన్ డిమాండ్



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
బంగ్లాదేశ్ నుంచి బహిష్కరణకు గురైన ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ పార్టీ అధినేత్రి షేక్ హసీనా ఇండియాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా షేక్ హసీనాకు బంగ్లాదేశ్ బహిష్కృత రచయిత్రి తస్లీమా నస్రీన్ మద్దతు పలికారు. ఆమె బంగ్లాదేశ్ రావాలనుకుంటే అక్కడి ప్రభుత్వం ఆమె పార్టీ అయిన బంగ్లాదేశ్ అవామీ లీగ్‌పై నిషేధం తొలగించాలని తస్లీమా డిమాండ్ చేశారు. తస్లీమా నస్రీన్ 19 ఏళ్ల తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ తిరిగి వెళ్లి, అక్కడి ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారు."బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాను దేశం నుంచి బహిష్కరించడం సరికాదు. ఆమెను పదవి నుంచి తొలగించిన విధానం తప్పు. అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ఆమె పార్టీని నిషేధించడం కూడా అప్రజాస్వామికమే. ప్రభుత్వం ఆ పార్టీని ఎన్నికల్లో పోటీ చేయనివ్వాలి. హసీనా బంగ్లాదేశ్ తిరిగి వెళ్లాలని కోరుకుంటున్నా. ఆమె పార్టీపై నిషేధం ఎత్తివేయాలి" అని తస్లీమా వ్యాఖ్యానించారు. 2024 జూలైలో బంగ్లాదేశ్‌లో జరిగిన ఘర్షణల సమయంలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయింది. ఆందోళనకారులు ఆమెపై, ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. దీంతో ఆమె బంగ్లా నుంచి ఇండియా పారిపోయి వచ్చారు. రెండేళ్లుగా ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. త్వరలోనే బంగ్లాదేశ్ తిరిగి వెళ్తానని ఆమె ఇటీవలే వెల్లడించింది. ఈ ఏడాది చివరికల్లా ఇండియా నుంచి బంగ్లా వెళ్తానని ప్రకటించింది. అయితే, ఆమె బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టిన వెంటనే అరెస్టు చేస్తామని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ఆమెకు మరణశిక్ష జారీ అయిందని, అందువల్ల అమె లొంగిపోయే అవకాశం కూడా ఇవ్వకుండా అరెస్టు చేస్తామని బంగ్లా ప్రభుత్వం తెలిపింది. షేక్ హసీనాను అప్పగించాలని కూడా బంగ్లాదేశ్ రెండేళ్లుగా కోరుతోంది. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్‌లోని కోర్టు షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. 2024లో జరిగిన ఘర్షణల సమయంలో తీవ్ర అణచివేతకు పాల్పడ్డారని, పలువురి మరణానికి కారణమయ్యారని ఆరోపిస్తూ ఆమెకు మరణశిక్షను ఖరారు చేసింది కోర్టు. షేక్ హసీనాతోపాటు హోం మినిస్టర్ అసదుజ్జమాన్ ఖాన్‌కు కూడా కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. కానీ, ఈ తీర్పు ఏకపక్షం అని, అన్యాయం అని షేక్ హసీనా విమర్శించారు.

## యూపీలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత 26,000 స్కూళ్లు మూసేశారు: అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 26,000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలైన 'పీడీఏ' వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయడమే ఈ చర్య ఉద్దేశమని ఆయన విమర్శించారు. ఆదివారం లక్నోలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. అధికారిక గణాంకాల ప్రకారం బీజేపీ అధికారంలోకి వచ్చిన 2017 మార్చి నాటికి ఉత్తరప్రదేశ్‌లో 1,13,938 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉండేవని తెలిపారు. అయితే అప్పటి నుంచి 26,000కు పైగా పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. అత్యధికంగా లఖింపూర్ ఖేరీలో 758, సీతాపూర్‌లో 650, ప్రయాగ్‌రాజ్‌లో 638, సీఎం ఆదిత్యనాథ్ సొంత జిల్లా అయిన గోరఖ్‌పూర్‌లో కూడా సుమారు 500 ప్రాథమిక స్కూళ్లను మూసివేసినట్లు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలైన 'పీడీఏ' వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయడమే ఈ చర్య ఉద్దేశమని ఆయన మండిపడ్డారు. కాగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య 2017లో 1.17 కోట్లు ఉండగా, 2026 నాటికి అది సుమారు 89 లక్షలకు తగ్గిందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య 2017లో సుమారు 4 లక్షల నుంచి ప్రస్తుతం 3.40 లక్షలకు తగ్గిందన్నారు. దాదాపు 81,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఇష్టం లేని కారణంగానే ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తోందని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేత బాలికల విద్యను దెబ్బతీసిందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బాలికల సంఖ్య 2017 మార్చిలో 61.57 లక్షల నుంచి ఇప్పుడు సుమారు 45 లక్షలకు పడిపోయిందని చెప్పారు. వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ ప్రాథమిక మౌలిక సదుపాయాలు లేవని విమర్శించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో పాఠశాలల మూసివేత, తగ్గుతున్న విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల ఖాళీలు, ప్రాథమిక పాఠశాలల్లోని అధ్వాన్నమైన సౌకర్యాల వంటి అంశాలపై బీజేపీ ప్రభుత్వాన్ని సమాజ్‌వాదీ పార్టీ నిలదీస్తుందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. విద్యతో పాటు పరీక్షా పత్రాల లీకేజీ, శాంతిభద్రతలు, అవినీతి ఆరోపణలపై కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని ఆయన అన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు..

### కొండచరియలు విరిగిపడి 102 రోడ్లు మూసివేత



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల అనేక ప్రాంతాల్లో వరద సంభవించింది. కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో జనజీవనం స్తంభించింది. ఆగస్టు 7 వరకు కూడా భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ హెచ్చరించింది. అలాగే, హిమాచల్ ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడటం, మరికొన్ని ప్రాంతాల్లో కూడా దీనికి అవకాశం ఉండటంతో రోడ్డు రవాణాపై తీవ్ర ప్రభావం పడుతోంది.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 102 రోడ్లను అధికారులు మూసివేశారు. మండి ప్రాంతంలో 43 రోడ్లు, కుల్లు ప్రాంతంలో 33 రోడ్లు, షిమ్లా ప్రాంతంలో 11 రోడ్లు, చంబా, కంగ్రా, సిర్మౌర్, ఉనా ప్రాంతాల్లోనూ పలు రోడ్లు దెబ్బతిన్నాయి. అనేక జిల్లాల్లో తాగునీటి సరఫరాకు, విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సామగ్రి దెబ్బతినడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వ నీటి సరఫరాకు సంబంధించిన 28 వ్యవస్థలు దెబ్బతిన్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో గత నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. జూలై 1 నుంచి 31 వరకు సగటు వర్షపాతం 255.9కాగా, ఈ నెలలో 275.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెలలోనూ భారీ వర్షాలకు ఛాన్స్ ఉంది. ఇప్పటికే ఐఎండీ అధికారులు యెల్లో అలర్ట్ జారీ చేశారు. దీంతో హిమాచల్ ప్రదేశ్ అధికారులు అప్రమత్తమయ్యారు. పరిస్థితిని సమీక్షిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. రోడ్ల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. సాధారణ ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# కుల్గాం దాడి తీవ్రవాదుల వివరాలు వెల్లడించండి..

### కేంద్రానికి ఫరూక్ అబ్దుల్లా డిమాండ్



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
తాజాగా జమ్మూ కాశ్మీర్‌లోని కుల్గాంతోపాటు అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దాడికి పాల్పడిన తీవ్రవాదుల వివరాల్ని వెల్లడించాలని, వారి గుర్తింపును బహిరంగపరచాలని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. ఇన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నా అసలు తీవ్రవాదులు ఎక్కడినుంచి వస్తున్నారు అంటూ ఫరూక్ ప్రశ్నించారు. తాజా ఘటనల నేపథ్యంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రెండు రోజుల క్రితం కుల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి, ఇద్దరు వలస కార్మికుల్ని కాల్చి చంపారు.అలాగే, అనంత్‌నాగ్‌లో కూడా ఒక పోలీసు అధికారికి కాల్చివేశారు. ఈ నేపథ్యంలో మరోసారి జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి జరగడంతో ఆందోళన నెలకొంది. దీనిపై ఫరూక్ మాట్లాడారు. "ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలి. వాళ్లను ఉగ్రవాదులు చంపారని మాత్రమే చెప్పారు. సరిహద్దులు మూసి ఉన్నా సరే అసలు తీవ్రవాదులు దేశంలోకి ఎలా ప్రవేశిస్తున్నారు అనేదే అసలైన ప్రశ్న. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం అంతమైందని చెప్పిన లెఫ్టినెంట్ గవర్నర్ వ్యాఖ్యలు తప్పని చూపించడానికి హంతకుల నిజస్వరూపాల్ని బయటపెట్టడం అవసరం. మనమే కాదు.. ప్రపంచం అంతా ఉగ్రవాదుల్ని చూడాలి. తీవ్రవాదం అంతమైందా..? పరిస్థితులు ఎలా మారాయో చూడండి" అంటూ ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. మరోవైపు 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకాశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక హోదాను తొలగించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర హోదాను తొలగించి, కేంద్ర పాలిత ప్రాంతంగా విభజించింది. జమ్మూ-కాశ్మీర్‌తోపాటు, లదాక్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింది. దీనిపై కూడా ఫరూక్ అబ్దుల్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్‌కు కేంద్రం రాష్ట్ర హోదాను తిరిగి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ (పీవోజేకే)లో జరుగుతున్న మారణహోమాన్ని కూడా ఫరూక్ వ్యతిరేకించారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడ ఆందోళన చేపట్టిన వారిపై పాక్ ప్రభుత్వం కాల్పులు జరపడంతో గత వారం 50 మందికిపైగా మరణించారు. దీనిపై ఫరూక్ మాట్లాడుతూ.. "పీవోజేకేలో ఉన్నది మన సోదరులే. వాళ్లు ఎదుర్కొంటున్న పరిస్థితుల్ని చూస్తే బాధ కలుగుతుంది. ఐక్యరాజ్యసమితికి మానవ హక్కుల సంఘం ఉంది. వారు ఒక బృందాన్ని పంపి అక్కడ ఏం జరుగుతుందో చూడాలి. ఈ విషయంలో ప్రపంచం అంతా మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మన దేశం కూడా దీని గురించి ఏమీ చెప్పడం లేదు" అంటూ ఫరూక్ వ్యాఖ్యానించారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# పరిశోధనలో డేటా నిర్వహణ ఓపెన్ సైన్స్: గ్రంథాలయాల నూతన బాధ్యతలు

ఇరవయ్యొకటవ శతాబ్దంలో జ్ఞాన సృష్టి విధానం వేగంగా మారుతోంది. ఒకప్పుడు గ్రంథాలయాల ప్రధాన బాధ్యత పుస్తకాలు, పత్రికలు, పరిశోధన గ్రంథాలను సేకరించడం, భద్రపరచడం, పాఠకులకు అందుబాటులో ఉంచడమే. అయితే నేడు ప్రపంచవ్యాప్తంగా పరిశోధన విశ్వవిద్యాలయాలు, శాస్త్రీయ సంస్థలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు గ్రంథాలయాలను కేవలం సమాచార నిల్వ కేంద్రాలుగా కాకుండా పరిశోధన డేటా నిర్వహణ (రీసెర్చ్ డేటా మేనేజ్మెంట్ -- ఆర్.డీ.ఎం.), ఓపెన్ సైన్స్ ఉద్యమానికి కేంద్రబిందువుగా తీర్చిదిద్దుతున్నాయి. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఎంఐటీ, స్టాన్‌ఫర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విద్యలో ఈ అంశానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించడం యాదృచ్ఛికం కాదు. ఎందుకంటే ఆధునిక పరిశోధనలో అత్యంత విలువైన ఆస్తి ఇప్పుడు పుస్తకాలు మాత్రమే కాదు; పరిశోధన ద్వారా ఉత్పత్తి అవుతున్న డేటా కూడా. శాస్త్రీయ పరిశోధనలో ప్రతి ప్రయోగం, సర్వే, పరిశీలన, ఇంటర్వ్యూ, ఉపగ్రహ చిత్రాలు, జీవ వైద్య పరీక్షలు, సామాజిక గణాంకాలు, వాతావరణ సమాచారం, డిజిటల్ నమూనాలు వంటి అనేక రూపాల్లో డేటా ఉత్పత్తి అవుతోంది. ఈ డేటాను క్రమబద్ధంగా సేకరించడం, ప్రమాణాల ప్రకారం వివరించడం, భద్రపరచడం, అవసరమైనప్పుడు ఇతర పరిశోధకులు ఉపయోగించుకునేలా అందుబాటులో ఉంచడం, దీర్ఘకాలం సంరక్షించడం వంటి ప్రక్రియల సమాహారమే పరిశోధన డేటా నిర్వహణ. గతంలో పరిశోధన ఫలితంగా వచ్చిన వ్యాసమే ప్రధాన ఉత్పత్తిగా భావించేవారు. ఇప్పుడు వ్యాసంతో పాటు దానికి ఆధారమైన డేటా కూడా సమాన ప్రాముఖ్యతను పొందుతోంది. ఇదే ఆధునిక గ్రంథాలయాల పాత్రను పూర్తిగా మార్చింది.

ఇటీవలి దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా "ఓపెన్ సైన్స్" భావన వేగంగా విస్తరించింది. ప్రజా ధనంతో జరిగే పరిశోధన ఫలితాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే సూత్రం దీనికి పునాది. పరిశోధన వ్యాసాలు మాత్రమే కాదు, వాటికి ఆధారమైన డేటా, పద్ధతులు, సాఫ్ట్‌వేర్, పరిశోధనా ప్రక్రియలు కూడా సాధ్యమైనంత వరకు అందరికీ అందుబాటులో ఉండాలని ఈ భావన సూచిస్తుంది. యునెస్కో 2021లో విడుదల చేసిన ఓపెన్ సైన్స్ రికమండేషన్ ప్రకారం ప్రపంచ దేశాలకు ఇదే దిశగా మార్గదర్శకత్వం ఇచ్చింది. ఇది కేవలం శాస్త్రీయ పారదర్శకతను పెంచడమే కాకుండా పరిశోధన పునరుత్పాదకత, అంతర్జాతీయ సహకారం, ప్రజా విశ్వాసాన్ని కూడా బలోపేతం చేస్తుంది. ఈ నేపథ్యంలో గ్రంథాలయాధికారుల పాత్ర సంపూర్ణంగా



రూపాంతరం చెందుతోంది. ఒకప్పుడు వారు పుస్తకాల సంరక్షకులు కాగా, ఇప్పుడు డేటా క్యూరేటర్లు, పరిశోధన సలహాదారులు, డిజిటల్ రిపోజిటరీ నిర్వాహకులు, కాపీరైట్ నిపుణులు, మెటాడేటా రూపకర్తలు, డేటా సంరక్షణ నిపుణులుగా మారుతున్నారు. పరిశోధకుడు ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచే డేటా నిర్వహణ ప్రణాళిక రూపొందించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెటాడేటా సిద్ధం చేయడం, తగిన రిపోజిటరీని ఎంపిక చేయడం, డేటాకు శాశ్వత గుర్తింపు సంఖ్య (డీఓఐ) కేటాయించడం, దీర్ఘకాల డిజిటల్ సంరక్షణ చేపట్టడం వంటి సేవలను ఆధునిక విశ్వవిద్యాలయ గ్రంథాలయాలు అందిస్తున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ వ్యవస్థ పరిశోధకులకు డేటా నిర్వహణ ప్రణాళికలు, డేటా పంచుకోవడం, డిజిటల్ సంరక్షణ, పరిశోధన ప్రభావాన్ని కొలిచే సేవలను అందిస్తోంది. అదే విధంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం పరిశోధన డేటా జీవిత చక్రం (డేటా లైఫ్ సైకిల్ ) ఆధారంగా డేటా సృష్టి నుండి దీర్ఘకాల భద్రపరిచే దశ వరకు సమగ్ర మద్దతును అందిస్తోంది. ఈ నమూనాలు నేటి ప్రపంచ గ్రంథాలయాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పరిశోధన డేటా నిర్వహణలో " ఫేయిర్ ప్రిన్సిపిల్స్ " అత్యంత ప్రాముఖ్యమైనవి. అంటే డేటా ఫైండబుల్ (సులభంగా కనుగొనగలిగేది), (అందుబాటులో ఉండేది)(యాక్సెసిబుల్), (వివిధ వ్యవస్థలతో పరస్పర అనుకూలంగా పనిచేసేది)(ఇంట్రో పేరబుల్), (మళ్లీ ఉపయోగించదగినది)(రీ యూజబుల్) అయి ఉండాలి. ఈ నాలుగు సూత్రాలు ఆధునిక డిజిటల్ గ్రంథాలయాల ప్రాథమిక ప్రమాణాలుగా మారాయి. ఒక పరిశోధన డేటాను ప్రపంచంలోని మరొక శాస్త్రవేత్త సులభంగా కనుగొని, అర్థం చేసుకుని, తిరిగి ఉపయోగించగలిగితేనే ఆ పరిశోధన నిజమైన శాస్త్రీయ విలువను పొందుతుంది.

ప్రపంచవ్యాప్తంగా పరిశోధన నిధులు అందించే సంస్థలు కూడా ఇప్పుడు డేటా నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అనేక అంతర్జాతీయ నిధుల సంస్థలు పరిశోధన ప్రతిపాదనలతో పాటు (డేటా మేనేజ్మెంట్ ప్లాన్) సమర్పించడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. అంటే పరిశోధన ఎలా చేస్తామనే దానికంటే, సేకరించిన సమాచారాన్ని ఎలా సంరక్షిస్తాము, ఎలా పంచుకుంటాము అనే అంశాలు కూడా సమాన ప్రాముఖ్యతను పొందుతున్నాయి. ఇది గ్రంథాలయ వృత్తి పరిధిని మరింత విస్తరించింది. భారతదేశంలో కూడా ఈ దిశగా మార్పులు ప్రారంభమయ్యాయి. జాతీయ డిజిటల్ గ్రంథాలయం, సంస్థాగత రిపోజిటరీలు, ఓపెన్ యాక్సెస్ విధానాలు, ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధన సమాచార నిర్వహణ వంటి కార్యక్రమాలు అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయి. తగిన డిజిటల్ మౌలిక వసతుల కొరత, నైపుణ్యం కలిగిన గ్రంథాలయ నిపుణుల కొరత, డేటా ప్రమాణాలపై అవగాహన లోపం, దీర్ఘకాల డిజిటల్ సంరక్షణకు అవసరమైన పెట్టుబడుల కొరత వంటి సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు, బిగ్ డేటా, యంత్ర అభ్యాసం, క్లౌడ్ కంప్యూటింగ్, అధిక సామర్థ్య కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు పరిశోధనను మరింత డేటా ఆధారితంగా మార్చనున్నాయి. ఈ నేపథ్యంలో గ్రంథాలయ నిపుణులు సంప్రదాయ గ్రంథాలయ శాస్త్రంతో పాటు డేటా సైన్స్, డిజిటల్ క్యూరేషన్, సమాచార నైతికత, సైబర్ భద్రత, పరిశోధన విశ్లేషణ వంటి రంగాల్లో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ గ్రంథాలయం అంటే పుస్తకాల భవనం మాత్రమే కాదు; అది జ్ఞానాన్ని, డేటాను, సాంకేతికతను, పరిశోధనను అనుసంధానించే సమగ్ర విజ్ఞాన కేంద్రం. అంతిమంగా, పరిశోధన డేటా నిర్వహణ మరియు ఓపెన్ సైన్స్ అనేవి ఆధునిక గ్రంథాలయ శాస్త్రంలో కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. ఇవి కేవలం సాంకేతిక మార్పులు మాత్రమే కాదు; జ్ఞాన ప్రజాస్వామ్యీకరణకు, పరిశోధన నాణ్యత పెంపుకు, శాస్త్రీయ పారదర్శకతకు, ప్రపంచవ్యాప్త సహకారానికి పునాది. అందువల్ల రేపటి గ్రంథాలయాధికారి పుస్తకాలను సంరక్షించే వ్యక్తి మాత్రమే కాకుండా, ప్రపంచ జ్ఞాన వ్యవస్థను నిర్మించే డేటా సంరక్షకుడు, పరిశోధన భాగస్వామి, డిజిటల్ విజ్ఞాన శిల్పి కూడా కావాలి. ఇదే ఆధునిక లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విద్య యొక్క అసలైన దిశ, భవిష్యత్తు.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

## షాద్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా వర్కల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలి సంఘం ఎన్నికల్లో వర్కల శ్రీనివాస్ ఏకగ్రీవంగా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వర్కల శ్రీనివాస్‌ను షాద్‌నగర్ మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్‌తో పాటు సంఘ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో , ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనం వద్ద శ్రీనివాస్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్ ముబారక్ అలీ ఖాన్, ఇసాక్, లైక్, సంగెం ఇబ్రహీం, మైబబ్, వైద్యులు డాక్టర్ శివానంద్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ అశ్విని, డాక్టర్ వి. రమ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో మహిళలు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.

## శాలినగర్ రైల్వే అండర్ పాస్ వద్ద నాలాలో గల్లంతైన బాలయ్య కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేత

### - పరామర్శించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** వైశాలి నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలా లో గల్లంతైన కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన బాలయ్య(70) ఇంటికి జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, తాజా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, డీసీ సేవా ఇస్లావత్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి తో కలిసి ఇంటికి చేరుకొని, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ .ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... వైశాలి నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్ బాలయ్య జరిపడటం చాలా బాధాకరమైన విషయం అని, సంఘటన చాలా దురదృష్టకరం అని, గల్లంతయిన బాలయ్య భార్య ను మరియు కుటుంబసభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, 2,00,000/- రెండు లక్షల రూపాయలను అందచేయడం జరిగినది అని తెలియచేశారు. గల్లంతైన వ్యక్తి బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కి ధైర్యంగా ఉండాలని , మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందేలా చూస్తానని, తన వంతు సహాయం ఎల్లవేళలో ఉంటుంది అని తెలియచేశారు. గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయడం జరిగినది అని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తు లో మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, ఆచూకీ దొరికెంత వరకు సహాయక చర్యలు కొనసాగుతాయి అని, సహాయక చర్యలు వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ , సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు తెలియచేసి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది అని అర్ధరాత్రి రెండు గంటల వరకు నాలా ఔట్ లెట్ మరియు చెరువు ఇన్ లెట్ ఔట్ లెట్ లను క్షుణ్ణంగా స్వయంగా ప్రత్యక్షంగా దగ్గరుండి పరిశీలించడం జరిగినది అని తెలియచేశారు . గాలింపు చర్యలను ముమ్మరం చేశాం అని, అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ప్రతి మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు క్షణంగా పరిశీలించడం జరిగినది అని, కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది అని, అన్ని రకాల చర్యలు తీసుకున్నామని , ఆచూకీ కోసం అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని, వేగవంతంగా చేసి ఆచూకీ కనుకుంటామని, ఆచూకీ కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామని, ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను కొనసాగిస్తామని, మరింత ముమ్మరంగా గాలిస్తున్నామని తెలియచేశారు. వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ,అత్యవసరం తప్పితే బయటకు రాకూడదు అని, అధికారులు కూడా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పనులు జరుగుతున్న ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహించకూడదు అని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ప్రధాన కూడలిలో రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

### - ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ విజ్ఞప్తి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన కూడలిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు సజావుగా కొనసాగేందుకు వ్యాపారులు, స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక బోనాల వేడుకలు

### -బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

### -ఈశ్వర్ కాలనీ, సాయి బాలాజీ టౌన్‌షిప్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ)** షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ, సాయి బాలాజీ టౌన్‌షిప్‌లో ఘనంగా జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులను, కాలనీ వాసులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, పిన్నమోని



గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లంకాల రాఘవేందర్ రెడ్డి, భిక్షపతి, ప్రేమ్ కుమార్ గౌడ్, భువనేశ్వర్ రెడ్డి, ఆవుల వేణు, విష్ణు, రవీందర్ గౌడ్, వెంకటేష్ గుప్తా, శివరంజన్ రెడ్డి, తిరుమలేష్, రాజేష్, ప్రవీణ్, రాజేష్ గుప్తా, విజయ్, అనుదీప్, శ్రీకాంత్, జగన్, మహేందర్, గిరి, సతీష్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించే జీవితంలో వెలుగులు నింపేవాడే గురువు, సంతోష్ కుమార్ శాస్త్రి..

### - ఘనంగా గురుపూజం...






**జర్నలిస్ట్ డైరీ: నాగోలు:**
హిందూ సంప్రదాయంలో గురు పౌర్ణమికి అత్యంత విశిష్టమైన స్థానం ఉందని ప్రముఖ్య ప్రవచనకర్త డాక్టర్ బాడంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు. నాద రమణీయయ్ సంస్థ గురువు శేషం రమణ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం స్నేహపురి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తన శిష్య బృందముంచే గురుపూజం (వేణుగానసభ) నిర్వహించారు. ఆ కార్యక్రమములో డాక్టర్ వారంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, సలాక రఘునాథ శర్మ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితంలో గురువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే గురువును నిత్యం పూజించాలని అన్నారు. జన్మకు సార్థకం చేసే మార్గదర్శకుడు గురువుని తెలిపారు. శేషం రమణ శిష్య బృందం వేణుగానాన్ని, వయోలిన్, వీణపైన కచేరి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేణువు విద్వార్ శృతి సాగర్ ఆధ్వర్యంలో వేణుగాన సభ నిర్వహించారు. సంగీత ప్రపంచంలో వేటుకి ఉన్నత స్థితి కలిగించడాని ప్రతి కలేరీ కూడా వేణువు పైన చేయాల్సిన సంకల్పం తోటి శేషం రమణ సంకల్పించినట్లు కావ్యక్రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కళాకారులు. ఆధ్యాత్మిక వ్యక్తలు పాల్గొన్నారు.గురువుకు పాద పూజ చేస్తున్న శేషం రమణ. వేదికపైన సంతోష్ కుమార్ శాస్త్రి

## మద్యం మత్తులో కుమారిని చెరువులో ముంచి హత్య చేసిన తల్లి...

**జర్నలిస్ట్ డైరీ, ఎల్బీనగర్:**
మద్యం మత్తులో తన తొమ్మిది నెలల కుతురిని చెరువులో ముంచి చంపిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషర్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక, బీడర్కు చెందిన లోకసాని రాజేశ్వరి, భర్త రవీందర్ రెడ్డి నగర శివారులోని ఇంజాపూర్లో నివాసం ఉంటుంది. స్థానికంగా కూలి పనిచేసుకుని జీవిస్తుంది. వీరికి అనురావా(09) నెలల కుమార్తె ఉన్నది. ఆదివారం ఎల్బీనగర క్కు వచ్చిన రాజేశ్వరి స్థానికంగా మద్యం సేవించినట్లు సమాచారం. సాయంత్రం 6:30 సమయంలో సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని దైరమలగూడ చెరువు వద్ద వెళ్లి తన దగ్గర ఉన్న చిన్నారి ఆనురాదను చెరువుతో ముంచి హత్య చేసింది. స్థానికులు గమనించి ఎల్ బీనగర్ పోలీస్లకు సమాచారం ఇచ్చారు. ఎల్బీనగర్ పోలీస్లు



మృతి చెందిన చిన్నారి అనురాద(ఫైల్ ఫోటో )

సంఘటన స్థలానికి చేరుకునే సరికి చిన్నారి అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు మద్యం మత్తులో ఉన్న తల్లి రాజేశ్వరి అడుపులోకి తీసుకున్నారు. మృతి చెందిన చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు చిన్నారిని ఎందుకు హత్య చేసిందో కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుమార్తెను హత్యచేసిన తల్లి రాజేశ్వరి గత కొత్త కాలంగా భర్తకు దూరంగా ఉంటుందని, మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. తన అక్రమ సంబంధానికి అడ్డుగా వస్తోందనన్న అనుమానంతో కుమార్తెను హత్య చేసినట్లు సమాచారం. ఈ మేరకు పోలీసులు రాజేశ్వరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## హిందూ ధర్మం, స్వామీజీలను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**యాచారం. (ఆగస్టు 2).జర్నలిస్ట్ డైరీ.**
హిందూ ధర్మం, స్వామీజీలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పాలోజు శ్రీనివాస్, పగడాల శ్రీశైలం, విష్ణు తదితరులు ఆదివారం యాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో వారు పేర్కొన్న వివరాల ప్రకారం.. ఈ నెల 29న గురుపౌర్ణమి సందర్భంగా అంబత్రేక్షేత్రంలో నిర్వహించిన ఉత్సవాల నేపథ్యంలో అంబత్రేక్షేత్ర పీఠాధిపతి ఆదిత్య శ్రీ స్వామీజీని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా మనోజ్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేశాడని ఆరోపించారు. ఆ వీడియోలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండటంతో పాటు సమాజంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పగడాల శ్రీశైలం మాట్లాడుతూ
సోషల్ మీడియా వేదికగా మతపరమైన భావాలను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం, స్వామీజీలను కించపరిచేలా వీడియోలు ప్రచారం చేయడం వంటి చర్యలపై పోలీసులు వెంటనే స్పందించి, సంబంధిత వ్యక్తిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైరల్ అవుతున్న వీడియోలను పరిశీలించి, నిందితుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు యాచారం పోలీసులను కోరారు.

## భక్తి పారవశ్యంలో మాల్‌లో శ్రీ జగన్నాథ రథయాత్ర

### హరినామ సంకీర్తనలతో మార్మోగిన వీధులు.. వేలాది మంది భక్తుల విశేష పాల్గొనిక



**చింతపల్లి, ఆగస్టు 2 (జర్నలిస్ట్ డైరీ) :**
చింతపల్లి మండలం మాల్ మార్కెట్‌లో శ్రీ జగన్నాథ రథయాత్ర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. హరే కృష్ణ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో ప్రొద్దుటూరి దేవేందర్ నాథ్ దాస్ నేతృత్వంలో జరిగిన ఈ రథయాత్ర గోడుకొండ్ల వేణుగోపాల స్వామి ఆలయం నుంచి ప్రారంభమై వీ.టీ.నగర్ మీదుగా మాల్ మార్కెట్ యూనియన్ బ్యాంక్ వరకు హరినామ సంకీర్తనలు, భజనలు, ఆధ్యాత్మిక గీతాల మధ్య సాగింది. రథపు తాళ్లను భక్తులు ఉత్సాహంగా లాగుతూ జగన్నాథ స్వామిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా దేవేందర్ నాథ్ దాస్ మాట్లాడుతూ, "జగన్నాథుని రథాన్ని లాగడం మహా పుణ్యకార్యం. దీనివల్ల పూర్వజన్మల పాపాలు తొలగి, సుఖశాంతులు, శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ ఒక్కటేననే విశ్వ మానవతా సందేశాన్ని ఈ రథయాత్ర చాటిచెబుతోంది" అని అన్నారు.
ఈ మహోత్సవానికి ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర నాయక్, బీజేపీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్, మాల్ సర్పంచ్ బెల్లి అశోక్, గోడుకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, ప్రవచనకర్తలు హెచ్.జి. విష్ణు స్వామి దాసు, హెచ్.జి. రామలక్ష్మణ్ దాసు ముఖ్య అతిథులుగా





పాల్గొన్నారు.అనంతరం ఊరే యాదయ్య గార్డెన్‌లో ఆధ్యాత్మిక ప్రవచనాలు, మహామంగళహారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద దాతగా శ్రీ ఊరే జగన్ బ్రదర్స్ -- జగన్ ట్రేడర్స్ సేవలందించారు. రథయాత్ర విజయవంతానికి శ్రీ జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు, గోడుకొండ్ల వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అల్వాల జంగయ్య, ఊరే లక్ష్మణ్ గుప్త, కనిగిరి గోవర్ధన్ గుప్త, తడకమళ్ల లక్ష్మణ్ గుప్త, రాజేశ్ సాగర్, గోవిందరాజు, వెంకటేశ్వర నగర్, మాల్ ప్రాంత భక్తులు విశేషంగా సహకరించారు.

## చౌరస్తా విస్తరణలో పేద చిరు వ్యాపారులకే లక్ష్యంగా చర్యలా?

### - పెంట నోళ్ళ నరసింహ మాదిగ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పేరుతో పేద చిరు వ్యాపారులపైనే అధికారులు చర్యలు తీసుకోవడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ నాయకుడు, ఎస్సీ--ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెంట నోళ్ళ నరసింహ మాదిగ విమర్శించారు. రోడ్ల పక్కన చిన్నచిన్న దుకాణాలు, డబ్బాలు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్న పేదలపై మాత్రమే అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అదే ప్రాంతంలో నిబంధనలను ఉల్లంఘించి వ్యాపారాలు నిర్వహిస్తున్న బడా వ్యాపారుల జోలికి మాత్రం వెళ్లడం లేదని ఆయన ఆరోపించారు. చౌరస్తా విస్తరణకు అడ్డుగా ఉన్న భవనాలు ఏవో అధికారులకు తెలిసినా వాటిపై చర్యలు తీసుకోకపోవడం పక్షపాత ధోరణికి నిదర్శనమని అన్నారు. చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలని, పేదలపై మాత్రమే చర్యలు తీసుకుని పెద్ద వ్యాపారులను వదిలేయడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వివక్షపూరిత వైఖరిని వీడి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల జీవనాధారం దెబ్బతినకుండా వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి ఉపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో చిరు వ్యాపారులకు అండగా నిలిచి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతామని పెంట నోళ్ళ నరసింహ మాదిగ హెచ్చరించారు.

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద 'రెడీ టూ సర్వ్' అన్నదానం

**హైదరాబాద్, ఆగస్టు 2 (జర్నలిస్ట్ డైరీ) :**
బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ మరియు అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. డాక్టర్ మధు విజయ్ తనయుడు చిన్నారి వసుమనాస్ కార్తికేయ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా ఆహారం అందజేశారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం నిరీక్షిస్తున్న



పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయుక్తంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న అమెరికా






**-ట్రంప్‌కు లొంగిపోయిన దేశ ప్రధాని మోదీ"**

**- సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

**రామన్నపేట: సిపిఎం**

**రామన్నపేట అగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల సిపిఎం రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు కార్యక్రమం ఎంజీ గార్డెన్‌లో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు "ప్రస్తుత రాజకీయ పరిణామాలు" అనే అంశంపై రాజకీయ తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై అమెరికా సామ్రాజ్యవాద విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ప్రపంచంలోని చమురు సంపద కలిగిన దేశాలపై ఆధిపత్యం సాధించడం, తమ ప్రయోజనాలకు అనుకూలంగా లేని ప్రభుత్వాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకురావడం అమెరికా విధానంగా మారిందని పేర్కొన్నారు. అమెరికా విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గారని ఆయన విమర్శించారు. ఈ విధానాల ప్రభావంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు--కార్మికులపై పెరుగుతున్న భారం వంటి పరిణామాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే స్వతంత్ర ఆర్థిక విధానాలను అమలు చేయాలని, ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు వామపక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

**విద్య,వైద్యాన్ని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్**

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. సిపిఎం రామన్నపేట మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు నిర్వహించిన సమావేశంలో ఆయన "రాష్ట్ర రాజకీయ పరిస్థితులు -- ప్రజా సమస్యలు" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలపై తగిన శ్రద్ధ, నిధులు, సిబ్బంది నియామకాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించిన సర్వేలో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, మందులు, వైద్య పరికరాల కొరత వంటి అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం, అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమానికి విద్య, వైద్యం పునాది రంగాలని, వాటిని బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా బొడ్డుపల్లి వెంకటేశం వ్యవగారించిగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, గన్నెబోయిని విజయభాస్కర్,నాగటి ఉపేందర్, ఎండీ రషీద్,బావండ్లపల్లి బాలరాజు,అవనగంటి నగేష్,తోలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్, కార్యదర్శులు అంబటి మల్లారెడ్డి,మునికుంట్ల లెనిన్, పులి బిక్షం,అవనగంటి రవీందర్,గంగాదేవి మల్లేష్, అప్పం సురేందర్, మెట్టు శ్రవణ్ కుమార్,మేడి ముకుంద,శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న 'జైల్ భరో' విజయవంతం చేయాలి

**- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిర్పంగి స్వామి పిలుపు**



**వలిగొండ, ఆగస్టు 02: (జర్నలిస్ట్ డైరీ) :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ ప్రజాస్వామ్యాన్ని, రైతు--కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ఆగస్టు 10న జిల్లా కలెక్టరేట్ల వద్ద నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో 'జైల్ భరో' కార్యక్రమ ప్రచార కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించిన దేశ సంపదను విదేశీ సంస్థలకు అప్పగించేలా నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు రక్షణ కల్పించే చట్టాలను బలహీనపరుస్తూ కొత్త లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తున్నారని, ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను రాష్ట్రాలపై నెట్టివేస్తోందని ఆరోపించారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ తదితర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి, దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (MSP) అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఉత్పత్తి వ్యయంపై 50 శాతం అదనంగా ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, సీఐటీయూ హమాలి నాయకులు వడ్లకొండ శంకరయ్య, నాయకులు ఈర్ల రమేష్, రాములు, యాదగిరి, మారబోయిన సతీష్, ప్రశాంత్, వడ్డేమాన్ వెంకటయ్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

**-రంగారెడ్డి జిల్లా మహేశ్వరం.**

**-సర్దార్ నగర్ మంఖలమ్మ ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**-మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, అగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి సర్ధార్ నగర్ గ్రామంలో ఆదివారం నాడు జరిగిన మంఖలమ్మ బోనాల ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆలయ కమిటీ వారు సాదరంగా ఆహ్వానికి చాలుతో సన్మానించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని భగవంతుని అందరిని ఆరోగ్యంగా ఉంచే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ పాల్గొన్నారు.

# 3వ వార్డు నుచ్చుగుట్ట తాండలో ఘనంగా బోనాలు

**ముఖ్య అతిథి గా తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు,ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు నుచ్చుగుట్ట తండాలో ఆదివారం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఓబీసీ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి హాజరయ్యి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ ప్రజల అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండేలా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ లో పాల్గొన్న తాండా ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీతా చారి,కౌన్సిలర్లు సునీతప్రశాంత్ నాయక్, నిరంజన్ నాయక్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రవి రాథోడ్,కృష్ణ యాదవ్, వంశీ,మహేష్, కార్యకర్తలు ,ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 91వ విశ్వశాంతి మహాయాగం

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల ప్రశాంతి జనార్ధన్ రెడ్డి దంపతులు**





**మిడ్జిల్ , ఆగస్టు 02(జర్నలిస్ట్ డైరీ) :** కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ దివ్య మంగళ శాసనములతో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం, శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. జూలై 19 నుంచి ఆగస్టు 3 వరకు జరుగుతున్న ఈ మహా యాగంలో ఉర్కొండ మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల ప్రశాంతి జనార్దన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామీజీ ఆశీస్సులు పొందారు. విశ్వశాంతి, లోకక్షేమం, ధర్మ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహా యాగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. మిగిలిన కార్యక్రమాల్లో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# "మనిషి ప్రాణాన్ని కాపాడే అత్యంత విలువైన దానం... రక్తదానం"

**లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్**




**తలకొండపల్లి, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :** తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు (డిస్ట్రిక్ట్ 320 ఏ ) ఆధ్వర్యంలో దివంగత జి.అంజిరెడ్డి స్మారకార్థం ఆదివారం ఘనంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని లింగరావుపల్లి సర్పంచ్ లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, గట్ల కేశవరెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ మిట్టపల్లి సునంద అంజయ్య, లయన్ జూలూరి రమేష్ ,లయన్ బండేల రామచంద్రారెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అత్యంత మానవసేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు. దివంగత జి అంజిరెడ్డి జీవితకాలంలో ఎన్నోసార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, వారి సేవ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ'రక్తదానం... మహాదానం... ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు జీవా దానం'అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటి చెప్పారు. ప్రతి ఆరోగ్యవంతుడు ఏడాదికి కనీసం రెండుసార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజ సేవలో భాగస్వామి కావాలని కోరారు. శిబిరంలో యువత,స్వచ్ఛంద రక్తదాతలు విశేషంగా స్పందించి 40 మంది రక్తదానం చేశారు."రక్తదానం చేసిన ప్రతి వ్యక్తి ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు... ఒక కుటుంబానికి కొత్త ఆశను అందిస్తాడు"అని క్లబ్ పిఆర్ఓ పాష తెలిపారు. ఈ కార్యక్రమానికి క్యాంపు చైర్మన్ లయన్ పి. అంజిరెడ్డి నాయకత్వం వహించగా,లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి,రంజిత్ రెడ్డి, కోటిరెడ్డి,యువత మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిజినెస్

## స్విగ్గీ, జొమాటోకు పోటీగా ఫుడ్‌డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్




ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఫుడ్‌డెలివరీ సేవల్లోకి ప్రవేశించి, స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీనిచ్చేందుకు సిద్ధమైంది. దేశంలోనే తొలిసారిగా బెంగళూరు నగరంలో ఆగస్టు 15 కంటే ముందే ఈ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రెస్టరంట్ల ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు సమాచారం. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ సంస్థలు 16-30% కమీషన్ తీసుకుంటుండగా, ఫ్లిప్‌కార్ట్ కేవలం 10% కమీషన్‌తో రెస్టరంట్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. తొలుత బెంగళూరులో ప్రయోగాత్మకంగా పరీక్షించి, ఆపై దేశవ్యాప్తంగా విస్తరించాలని యోచిస్తోంది.

## ఎయిర్‌టెల్ 365 రోజుల రీఛార్జ్ ప్లాన్‌లు

### -మీ అవసరాలకు తగినది ఏది?

భారతీయ టెలికాం దిగ్గజం భారత్ ఎయిర్‌టెల్ తన వినియోగదారుల కోసం రూ.1,849, రూ.2,249, రూ.2,999, రూ.3,999 ధరలలో 365 రోజుల వార్షిక ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్‌లు అపరిమిత కాల్స్, రామీా, డేటాతో పాటు Airtel Thanks రివార్డ్స్, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ వంటి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా, కాల్స్ మాత్రమే కోరుకునేవారికి, తక్కువ డేటా వాడేవారికి, స్ట్రీమింగ్ చేసేవారికి, అధిక డేటా అవసరాలున్న వారికి వేర్వేరు ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి.

## ఆదివారం బంగారం ధరల్లో స్వల్ప మార్పులు..

భారతీయ సంస్కృతిలో పసిడిది ప్రత్యేక స్థానం. మహిళలు బంగారాన్ని కేవలం ఒక అలంకార వస్తువుగానే కాకుండా సెంటిమెంట్‌గా, కుటుంబ సౌభాగ్యానికి ప్రతీకగా, ఆపత్కాలంలో ఆదుకునే సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. వివాహాలు, పండుగలు లేదా శుభకార్యాలు ఏదైనా సరే పసిడి కొంటుంటారు. అయితే గత ఏడాది కాలంగా బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలో ఆదివారం బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. ఆభరణాల తయారీకి ఎక్కువగా ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,32,200గా ఉంది. అలాగే 99.9శాతం స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ల 10గ్రాముల పసిడి ధర రూ.1,44,220గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర విషయానికొస్తే.. 10 గ్రాముల ధర రూ.1,08,160 వద్ద కొనసాగుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో వెండి రేట్లు

మరోవైపు వెండి ధరల విషయానికి వస్తే, హైదరాబాద్ మార్కెట్‌లో ఈరోజు వెండి ధరలు పెద్దగా మార్పు లేకుండా స్థిరంగా ఉన్నాయి.



భాగ్యనగరంలో ప్రస్తుతం 10 గ్రాముల వెండి ధర రూ.2,349 కాగా కేజీ వెండి ధర రూ.2,34,900గా ఉంది. పూజా సామాగ్రి, వెండి ఆభరణాలు, పటాలు కొనుగోలు చేసేవారికి ఈ స్థిరత్వం ఊరటనిచ్చే అంశం.

ప్రముఖ నగరాల్లో ఇలా

ఇక దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.1,44,370గా ఉంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,32,250గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,610గా ఉండగా, 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర రూ.1,32,560గా ఉంది. ఇక బెంగళూరులో 24 క్యారెట్ల 10గ్రాముల బంగా ధర రూ.1,44,220 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,32,200గా ఉంది.

## టాప్‌గేర్‌లో వాహన అమ్మకాలు.. మారుతి, హ్యుండాయ్ రికార్డు స్థాయి విక్రయాలు

**న్యూఢిల్లీ,**

వాహన అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థలు రికార్డు స్థాయిలో వాహనాలను విక్రయించాయి. ప్రస్తుత నెలలో ధరలను పెంచబోతున్నట్లు ఆటోమొబైల్ దిగ్గజాలు ప్రకటించడం, జీఎస్టీ ప్రయోజనాలు లభించడం, వడ్డీరేట్లు తగ్గడం, రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభించడంతో వాహనాలకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. డిచిన నెలలో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలు 4.65 లక్షల నుంచి 4.7 లక్షలకు చేరుకున్నాయని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కిందటేడాది ఇదే నెలలో 3.5 లక్షల స్థాయిలో ఉండగా, ఈ సారి 33 శాతం వరకు వృద్ధి నమోదైందన్నారు. గత నెలలో మారుతి 1,96,203 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించగా, హ్యుందాయ్ 54,210 యూనిట్ల విక్రయాలు జరిపింది.ఎబఅఝఱ హ్యుందాయ్ చరిత్రలో ఒక నెలలో ఈ స్థాయిలో వాహనాలను విక్రయించడం ఇదే తొలిసారని, కొనుగోలుదారుల నుంచి పలు మాడళ్లకు డిమాండ్ నెలకొనడం వల్లనే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ ఎండీ, సీఈవో తరుణ్ గార్గ్ తెలిపారు. టాటా మోటర్స్ వాహన విక్రయాల్లో 58 శాతం పెరుగుదల నమోదుకాగా, మహీంద్రా 20 శాతం, హోండా కార్స్ ఇండియా 48 శాతం, టయోటా కిర్లోస్కర్ 5 శాతం, కియా 27.4 శాతం చొప్పున వృద్ధిని సాధించాయి.

జూలై నెలలో వాహన అమ్మకాలు

| సంస్థ | 2026 | 2025 | వృద్ధి (శాతంలో) |
|---|---|---|---|
| మారుతి | 2,41,421 | 1,80,526 | 34 |
| హ్యుందాయ్ | 75,360 | 54,210 | 25.4 |
| మహీంద్రా అండ్ మహీంద్రా | 1,03,860 | 60,048 | 26 |
| మహీంద్రా ట్రాక్టర్లు | 34,420 | 28,708 | 20 |
| జేఎస్‌డబ్ల్యూఎంజీ మోటర్ | 8,158 | --- | 22 |
| టాటా మోటర్స్ పీవీ | 63,760 | 40,175 | 59 |
| టాటా మోటర్స్ సీవీ | 39,641 | 28,956 | 37 |
| కియా ఇండియా | 28,200 | 22,135 | 27.4 |
| టయోటా కిర్లోస్కర్ | 30,516 | 29,159 | 5 |
| నిస్సాన్ మోటర్ ద్విచక్రవాహనాలు | 9,339 | 5,608 | 66.5 |
| హోండా మోటర్‌సైకిల్ | 5,42,934 | 5,15,378 | 5 |
| హీరో మోటోకార్ప్ | 5,33,416 | 4,49,755 | 18.6 |
| సుజుకీ మోటర్‌సైకిల్ | 1,42,985 | 1,42,985 | 26 |
| రాయల్ ఎన్‌ఫీల్డ్ | 1,18,232 | 88,045 | 34 |

# స్పోర్ట్స్

## భారత్‌కు బిగ్ షాక్.. శ్రీలంక పర్యటనకు బుమ్రా దూరం..!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో కీలకమైన పర్యనటకు ముందే భారత జట్టుకు బిగ్ షాక్. శ్రీలంక పర్యటనకు ఎంపికైన జస్ప్రీత్ బుమ్ర టెస్టు సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఫిట్‌నెస్ టెస్టులో పాసైన బుమ్రా.. మోకాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడమే అందుకు కారణం. దాంతో, లంకతో రెండు టెస్టుల సిరీస్‌కు యార్కర్ కింగ్ అందుబాటులో ఉండడని ఆదివారం భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. శ్రీలంక పర్యటనకు స్క్వాడ్‌తో కలుస్తాడనుకున్న జస్ప్రీత్ బుమ్రా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు రోజుల క్రితమే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ సాధించిన అతడు.. మోకాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. కాబట్టి.. లంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ఎంపికైన బుమ్రాను స్క్వాడ్ నుంచి తప్పించనుంది బీసీసీఐ. ఇంగ్లండ్ పర్యటనలో రెండో వన్డేలో గాయపడిన యార్కర్ కింగ్.. అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు ఆడలేదు. సీఓఈలో ఫిట్‌నెస్‌పై దృష్టి సారించిన అతడు.. శ్రీలంక పర్యటనకు సిద్ధంగా ఉంటాడని బీసీసీఐ ఆశించింది. కానీ, అతడు వంద శాతం కోలుకోలేదు. దాంతో.. బుమ్రా గైర్హాజరీలో భారత పేస్ దళానికి అనుభవజ్ఞుడైన సిరాజ్ నాయకత్వం వహించనున్నాడు. అయితే.. బుమ్రా స్థానంలో మరొకరిని ఇంకా స్క్వాడ్‌లోకి తీసుకోలేదు.భారత జట్టు ఆగస్టు 4వ తేదీన శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. షెడ్యూల్ ప్రకారం గాలేలో ఆగస్టు 15వ తేదీన తొలి టెస్టుకు ముందు శుభ్‌మన్ గిల్ సేన నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే.. అనుకోని కారణాల వల్ల షెడ్యూల్ మారింది. నాలుగు రోజుల వామప్ మ్యాచ్‌ను కాస్త మూడు రోజులకు కుదించారు. ఇందుకు కారణం ఏంటనేది మాత్రం తెలియాల్సి ఉంది. గాలే టెస్టు అనంతరం ఆగస్టు 23న కొలంబోలో రెండో టెస్టులో ఇరుజట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో 5వ స్థానంలో ఉన్న గిల్ సేన.. ఈ రెండు మ్యాచుల్లో గెలిచినా టాప్-2లోకి వచ్చే అవకాశాలు తక్కువే.



**భారత టెస్టు స్క్వాడ్ :** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సరాన్ష్ జైన్.

## రహానేకు 'ఫిక్స్‌డ్ పింఛన్'.. ప్రతినెల భారీ మొత్తం చెల్లించనున్న బీసీసీఐ..!

అంతర్జాతీయ క్రికెట్ సహా ఫ్రాంచైజీ టోర్నీలకు సైతం వీడ్కోలు పలికిన అజింక్యా రహానే కు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆర్థికంగా అండగా నిలువనుంది. మిడిలార్డర్ బ్యాటర్‌గా, వైస్ కెప్టెన్‌గా సుదీర్ఘ కాలం భారత జట్టుకు సేవలందించిన అతడికి ప్రతినెలా ఫిక్స్‌డ్ పింఛను ఇవ్వనుంది. అందరూ మాజీఆటగాళ్ల మాదిరిగానే అతడికి కూడా పెద్ద మొత్తంలో ముట్టజెప్పనుంది బీసీసీఐ. ఇకనుంచి నెలనెలా రూ.70 వేలు పింఛను రూపంలో రహానే అందుకోనున్నాడు. ఈ విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది.పునరాగమనం కోసం నిరీక్షించి.. సెలెక్టర్ల వైఖరితో వీడ్కోలు పలికిన అజింక్యా రహానే ఇకపై కూడా బీసీసీఐ నుంచి ఆదాయం అందుకోనున్నాడు. రిటైర్మెంట్ అనంతరం మాజీలకు ఆనవాయితీగా ఇచ్చే మంత్లీ పింఛన్ ఇప్పుడు రహానేకు దక్కనుంది. టీమిండియా తరఫున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడిన ఈ వెటరన్ బీసీసీఐ ఫిక్స్‌డ్ పింఛనుకు అర్హత సాధించాడు. 80కి పైగా టెస్టులు ఆడినందున ఇకనుంచి భారత బోర్డు ప్రతి నెలా అతడికి రూ.70 వేలు చెల్లించనుంది.

**గంగూలీ హయాంలో..**

మొదట్లో రహానే అంత అనుభమున్న మాజీ ఆటగాళ్లకు నెలకు రూ.50 వేలు మాత్రమే ఇచ్చేవారు. కానీ, నాలుగేళ్ల క్రితం సౌరవ్ గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ మొత్తాన్ని మరో 20 వేలకు పెంచారు. దాంతో.. అప్పటి నుంచి వీడ్కోలు పలికిన భారత ఆటగాళ్లకు ప్రతినెలా ఫిక్స్‌డ్ పింఛనుగా రూ.70లు ఇస్తోంది బీసీసీఐ. 'మాజీ ఆటగాళ్లు ఆర్థికంగా మంచి స్థితిలో ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన వాళ్లకు వీడ్కోలు అనంతరం ఏ కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీసీసీఐ మీద ఉంది' అని ఫిక్స్‌డ్ పింఛనును రూ.70వేలకు పెంచడంలో తన ఉద్దేశాన్ని వెల్లడించాడు గంగూలీ.క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రహానే తన తదుపరి ప్రణాళికలు ఏంటీ? అనేది ఇంకా వెల్లడించలేదు. సుదీర్ఘ అంతర్జాతీయ అనుభవమున్న అతడు కోచ్‌గా అవతారమెత్తే అవకాశాల్ని కొట్టిపారేయలేం. వచ్చే సీజన్ ఐపీఎల్‌లో అతడిని క్రికెట్ డైరెక్టర్ లేదా.. బ్యాటింగ్ కోచ్‌గా నియమించుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపినా ఆశ్చర్యమేమీలేదు.



## ఆఖరి రోజు సున్నా.. 39 పతకాలకే పరిమితమైన భారత్..!




ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడల్లో ఆఖరి రోజు భారత అథ్లెట్లు నిరాశపరిచారు. జుడోలో ఆశలు రేపిన ఇష్రూప్ నారంగ్, పారా సైక్లిస్ట్ లిషా దాస్‌లు విఫలమవ్వగా, ఒక్క పతకం రాలేదు. దాంతో, ఈసారైనా నలభైకి పైగా మెడల్స్ సాధించాలనుకున్న భారత బృందం కల నిజమవ్వలేదు. పదోరోజు బాక్సర్లు ఏడు స్వర్ణాలు, రెండు రజతాలు.. జుడోలో ఉన్నాటి శర్మ గెలిచిన కాంస్యంతోనే టోర్నీని ముగించింది టీమిండియా. 126 మంది బృందంతో వెళ్లినప్పటికీ.. చివరకు 39 పతకాలతో సగర్వంగానే స్వదేశానికి రానుంది

గ్లాస్గో ఆతిథ్యమిచ్చిన కామన్వెల్త్ గేమ్స్‌లో ఆఖరిరోజు మరిన్ని పతకాలు వస్తాయనుకుంటే నిరాశే మిగిలింది. పదోరోజు గెలిచిన మెడల్స్‌తోనే సరిపెట్టుకున్న టీమిండియా.. 39 పతకాలతో తిరిగి స్వదేశం రానుంది. బాక్సర్లు, వెయిట్‌లిఫ్టర్ల పుణ్యమాని 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్యాలు వచ్చాయి. ఆశించిన స్థాయిలో మెడల్స్ రాకున్నా ఈసారి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది భారత్. 57 కిలోల బాక్సింగ్‌లో పసిడి కొల్లగొట్టిన జాస్మినే లంబోరియా ముగింపు వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని చేబూని ముందు నడువనుంది.

భారత పతక విజేతలు

**1. స్వర్ణం :** మీరాబాయి చాను(వెయిట్‌లిఫ్టర్, 48 కిలోలు), ప్రీతి పవార్(బాక్సర్, 54 కిలోలు), జాస్మినే లంబోరియా(బాక్సర్, 57 కిలోలు), సాక్షి చౌదరి(బాక్సర్, 51 కిలోలు), ప్రియా ఘంఘాస్(బాక్సర్, మహిళల 60 కిలోలు), సచిన్ సివాగె(బాక్సర్, 60 కిలోలు) అస్మితా దే(జుడో), హర్ష్ సింగ్(జుడో), సోమన్ రానా(పారా షాట్‌పుట్), షర్మిలా ధన్కర్(పారా షాట్‌పుట్), దిలిప్ గవిట్(పారా అథ్లెటిక్స్). అరుంధతి చౌదరీ(బాక్సర్ 70 కిలోలు), అంకుశ్ పంగాల్(బాక్సర్, 80 కిలోలు)

**2. రజతం:** నీరజ్ చోప్రా(జావెలిన్ త్రో), జుడుమని సింగ్(బాక్సింగ్, 55 కిలోలు), మొహమ్మద్ బసిల్(పారా అథ్లెటిక్స్), సర్వేశ్ కుషారే(హై జంప్), గుల్వీర్ సింగ్(మారథాన్ పరుగు), ప్రవీణ్ చిత్రవేల్(ట్రిపుల్ జంప్), నరేంద్ర బెర్వాల్(బాక్సర్, 90ప్లస్ కిలోలు), లొవ్లీనా బొర్గొహైన్(బాక్సర్, 75 కిలోలు) శుభమ్ జులియా(పారా షాట్‌పుట్),

**3. కాంస్యం:** గుల్వీర్ సింగ్(అథ్లెటిక్స్), యశ్వీర్ సింగ్(జావెలిన్ త్రో), సిల్పా శ్యాల(పారా అథ్లెట్) లవ్లీనా బొర్గొహైన్( బాక్సర్, 75 కిలోలు), ఉన్నాటి శర్మ(జుడో), సెల్వ ప్రభు తిరుమరన్(ట్రిపుల్ జంప్), తేజస్విన్ శంకర్(డెకథ్లాన్)

# బ్రేకప్ వార్తలపై పరోక్షంగా స్పందించిన అనుపమ.

## ఇప్పుడు చాలా ప్రశాంతంగా ఉన్నానంటూ కామెంట్



। టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ చిత్రాల్లో తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా తమిళ నటుడు ధృవ్ విక్రమ్‌తో ప్రేమలో ఉన్నారనే ప్రచారం గత కొంతకాలంగా సాగుతుండగా, ఇప్పుడు వీరిద్దరూ విడిపోయారనే వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల అనుపమ తన సోషల్ మీడియా ఖాతాలో చేసిన కొన్ని పోస్టులు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. వాటిలో స్వేచ్ఛ, వ్యక్తిగత జీవితం, నిర్ణయాల గురించి చేసిన వ్యాఖ్యలను చూసిన నెటిజన్లు.. అవి ఆమె వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించినవేనని చర్చించుకుంటున్నారు.ఇకపై నా జీవితంలో ప్రతి నిర్ణయానికి ఎవరి అనుమతి అవసరం లేదు. నేను అనుకున్న చోటికి వెళ్లగలను.. నాకు నచ్చిన విషయాలను పంచుకోగలను. ఇప్పుడు నేను చాలా స్వేచ్ఛగా జీవిస్తున్నాను అనే భావాన్ని వ్యక్తం చేశారు.ఈ పోస్టుల అనంతరం అనుపమ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ధృవ్ విక్రమ్‌ను అన్‌ఫాలో చేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో, బ్రేకప్ వార్తలకు మరింత ఊతమిచ్చింది. అయితే ధృవ్ విక్రమ్‌తో రిలేషన్‌షిప్ లేదా బ్రేకప్ గురించి అనుపమ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగే ధృవ్ విక్రమ్ కూడా ఈ ప్రచారంపై స్పందించలేదు. అందువల్ల సోషల్ మీడియాలో వస్తున్న ఈ వార్తలను అధికారికంగా ధృవీకరించలేము. తాజాగా అనుపమ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'క్రేజీ కళ్యాణం' సినిమా టీజర్ విడుదల కార్యక్రమంలో ఆమె చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి. ప్రస్తుతం నేను చాలా సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఈ ఏడాది నా జీవితంలో చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొన్నాను. కానీ ఇప్పుడు మాత్రం మానసికంగా ఎంతో ప్రశాంతంగా ఉన్నాను. ఈ ప్రశాంతత ముందే వచ్చి ఉంటే బాగుండేదనిపిస్తోంది అని అన్నారు. ఆమె వ్యాఖ్యలను కొందరు వ్యక్తిగత జీవితానికి అన్వయించుకుంటుండగా, మరికొందరు అవి కేవలం జీవిత అనుభవాలకు సంబంధించిన సాధారణ వ్యాఖ్యలేనని అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత జీవితంపై వస్తున్న వార్తల మధ్య అనుపమ ప్రస్తుతం తన సినిమాలపై దృష్టి పెట్టారు. ఆమె నటిస్తున్న 'క్రేజీ కళ్యాణం' టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.అనుపమ వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న ప్రచారం ఎంత వైరల్ అయినప్పటికీ, ఆమె లేదా ధృవ్ విక్రమ్ నుంచి అధికారిక స్పష్టత వచ్చే వరకు ఈ వార్తలను ప్రచారంలో ఉన్న ఊహాగానాలుగానే పరిగణించాలి.



# సెగలు పుట్టిస్తున్న దివ్య భారతి..

# రామాయణంలో సీత పాత్ర వివాదం..

## -సాయి పల్లవి పాత ఇంటర్వ్యూ వైరల్!



రామాయణంలో సీత పాత్రలో నటిస్తున్న సాయి పల్లవి ఎంపికపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. సీత పాత్రకు సాయి పల్లవిని ఎలా తీసుకున్నారంటూ కొందరూ కామెంట్లు చేస్తుండగా.. ఈ చర్చల మధ్య సాయిపల్లవి గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ నెట్టింట వైరల్ అవుతోంది. సాంప్రదాయ రూపురేఖల గురించి కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఆమె నటనకు, సహజ సౌందర్యానికి మరికొందరు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి మొటిమల సమస్య, ఫెయిర్‌నెస్ క్రీమ్ యాడ్ తిరస్కరించడం గురించి సాయి పల్లవి గతంలో చెప్పిన ఆసక్తికర విషయాలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. సినిమాల్లోకి రాకముందు తనకు ఉన్న మొటిమలు, రోసిషియా సమస్య కారణంగా ఎంతో ఆందోళన చెందానని సాయి పల్లవి గతంలో తెలిపారు. 'ప్రేమమ్' సినిమా విడుదలకు ముందు నేను ఎన్నో ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు వాడాను. ముఖంపై మొటిమల వల్ల ఎంతో మానసిక వేదన అనుభవించాను. నలుగురిలోకి వెళ్లడానికి భయపడేదాన్ని. జనం నా కళ్లను కాకుండా నా మొటిమలనే చూస్తున్నారని బాధపడేదాన్ని అని ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే 'ప్రేమమ్' చిత్రంతో ప్రేక్షకులు తనను ఉన్నట్లుగానే ఆదరించడంతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు. సౌందర్య ప్రమాణాలు, రంగు వివక్షపై సాయి పల్లవి ఎప్పుడూ కఠినంగా వ్యవహరిస్తుంటారు. ఇందులో భాగంగానే రూ. 2 కోట్ల విలువైన ఫెయిర్‌నెస్ క్రీమ్ ఎండార్స్‌మెంట్ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించారు. సమాజంలో ఇటువంటి ప్రచారాలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆమె భావించారు. సమాజంలో రంగు ఆధారంగా ఎంతోమందిని చిన్నచూపు చూస్తున్నారు. అలాంటి ప్రమాణాలను నేను ప్రమోట్ చేయలేను అని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె పాత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి.

# సెల్ఫీలు ఇవ్వలేను క్షమించండి!



సినీతారలు బయట కనిపిస్తే జనాలు ఫొటోల కోసం ఎగబడటం సర్వసాధారణం. ఈ విషయంలో కొందరు హీరోయిన్లు సహకరిస్తే, మరికొందరు పట్టించుకోకుండా వెళ్లిపోతుంటారు. ఇంకొందరైతే జనాలపై కోపాన్ని ప్రదర్శిస్తుంటారు. తాజాగా ప్రియాంక చోప్రాకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ముంబై ఏయిర్‌పోర్ట్‌లో తన కుమార్తెను ఎత్తుకుని సడెన్ ఎంట్రీ ఇచ్చారు ప్రియాంక చోప్రా. ఒక్కసారిగా ప్రియాంకను చూడగానే సెల్ఫీల కోసం జనం ఎగబడ్డారు.కానీ వారిపై ప్రియాంక కోపగించుకోలేదు. అందుకని సెల్ఫీలు కూడా ఇవ్వలేదు. ఒక్కక్షణం అగి.. 'నేను నా పాపతో ఉన్నాను. ఇప్పుడు సెల్ఫీలు ఇవ్వలేను.. క్షమించండి' అని చిరునవ్వుతో మర్యాదగా జనానికి నచ్చజెప్పి, అక్కడ్నుంచి చరచరా వెళ్లిపోయింది. ఈ విషయంలో ప్రియాంక ప్రవర్తన అక్కడున్న వారందరికీ బాగా నచ్చింది. అంతర్జాతీయంగా కీర్తి గడించి కూడా ఇంత ఒదిగి ఉండటం సామాన్యమైన విషయం కాదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# పెళ్లి పీటలెక్కనున్న పూజా హెగ్డే ..

## వైరల్ అవుతున్న వార్తల్లో నిజమెంత!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈసారి కొత్త సినిమా, గ్లామరస్ ఫోటోషూట్ లేదా స్పెషల్ సాంగ్ వల్ల కాదు.. ఆమె పెళ్లి వార్తల కారణంగా నెట్టింట చర్చ మొదలైంది. త్వరలోనే పూజా హెగ్డే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం, పూజా హెగ్డే తన కుటుంబ సభ్యులు చూసిన సంబంధానికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది ప్రేమ వివాహం కాకుండా పెద్దలు కుదిర్చిన పెళ్లి అని కూడా టాక్ వినిపిస్తోంది. అయితే ఆమె చేసుకోబోయే వరుడు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తినా, లేక వ్యాపార రంగానికి చెందినవారా అనే విషయంపై మాత్రం ఇంకా స్పష్టత లేదు.ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ, ఇప్పటివరకు పూజా హెగ్డే లేదా ఆమె కుటుంబ సభ్యులు, అధికారిక ప్రతినిధులు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందనే అంశంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఇవి కేవలం ప్రచారంగానే చూడాల్సి ఉంటుంది.ఇక పూజా హెగ్డే సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే, 2014లో నాగచైతన్య సరసన వచ్చిన 'ఒక లైలా కోసం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అనంతరం 'ముకుంద' సినిమాలో నటించిన ఆమెకు తొలి దశలో ఆశించిన విజయాలు దక్కలేదు. కానీ అల్లు అర్జున్‌తో చేసిన 'డీజే: దువ్వాడ జగన్నాథం' సినిమా ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో 'అరవింద సమేత వీర రాఘవ', మహేష్ బాబుతో 'మహర్షి', అల్లు అర్జున్‌తో 'అలా వైకుంఠపురములో' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా ఎదిగింది. 'రంగస్థలం' చిత్రంలోని 'జిగేలు రాణి' స్పెషల్ సాంగ్‌తో కూడా ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించింది. అయితే తరువాత వచ్చిన 'రాధే శ్యామ్', 'ఆచార్య', తమిళంలో 'బీస్ట్', అలాగే బాలీవుడ్‌లో చేసిన కొన్ని చిత్రాలు ఆశించిన ఫలితాలను అందుకోలేకపోవడంతో ఆమె కెరీర్ కొంత మందగించింది. అయినప్పటికీ పూజా హెగ్డే వరుస ప్రాజెక్ట్‌లతో మళ్లీ బిజీ అవుతున్నారు. ప్రస్తుతం మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్‌తో 'శ్రీశ్రీ' చిత్రంలో నటిస్తుండగా, రాఘవ లారెన్స్ నటిస్తున్న కాంచన 4లో కథానాయికగా కనిపించనున్నారు. అలాగే అల్లు అర్జున్ సరసన మరోసారి నటించే అవకాశముందని కూడా ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465